**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది : 05.03.2018.**

# నేర సమీక్షా సమావేశం

విజయవాడ నగరంలో 2018 సం॥ ఫిబ్రవరి నెలకు సంబంధించి శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ ట్రాఫిక్ క్రమబద్దీకరణ మరియు రోడ్డు ప్రమాదాల కట్టడిపై కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులతో ది.05.3.18న సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐపిఎస్ గారు నిర్వహించి ముఖ్యంగా మిస్సింగ్ కేసుల మీద దృష్టిపెట్టడం, తప్పిపోయిన వ్యక్తులు తిరిగి ట్రేసింగ్‌పై తగిన విధంగా రికార్డు తయారు చేసుకుని వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించి సంబంధిత కేసులను పరిశీలించడం జరిగింది.

పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యంగా 174 సి.ఆర్.పి.సి. కేసులు మరియు పెండింగ్ కేసుల గురించి సమీక్షించడం జరిగింది. నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో ఉన్న ముఖ్యమైన రౌడీషీటర్లు, సస్పెక్ట్‌ల హాజరు మరియు గైర్హాజరులు అలాగే ప్రస్తుత జీవన విధానం, ప్రవర్తన మరియు పోలీస్ నిఘా, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించడం జరిగింది. వివిధ కేసుల్లో నిందితులపై పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిల్‌బుల్ వారెంట్ల అమలుకు సంబంధించి సమావేశంలో చర్చించి సమీక్షించడం జరిగింది.

వేసవి కాలం వస్తున్న నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా ఇంటి తపులుపులు సరిగ్గా వేయకుండా ఆరుబయట నిద్రించే అవకాశం ఉన్నది కాబట్టి ఇళ్ళలో ఉండే విలువైన వస్తువులను ప్రజలు భద్రంగా దాచుకోవడంపై ప్రజలకు సూచనలు అందిచడమే కాకుండా పాత నేరస్తులు మరియు రాత్రి సమయాల్లో దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సమావేశంలో సూచించడం జరిగింది.

పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాది ఇచ్చిన కేసు నమోదు నుండి ఆ కేసును సత్వరంగా దర్యాప్తు జరిపి సంబంధిత న్యాయస్థానంలో నిందితులకు శిక్ష పడే వరకు చర్యలు తీసుకోవాలని అదే విధంగా చోరీ అయిన సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయస్థానం ద్వారా రికవరీ సొత్తును సత్వరమే అందజేయడానికి తీసుకున్న చర్యలను సమావేశంలో పరిశీలించడం జరిగింది.

-- xx --